క్లుప్తంగా...

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సనత్‌నగర్: బేగంపేట, కుందన్‌బాగ్ సబ్‌స్టేషన్ల పరిధిలోని విద్యుత్ ఫీడర్ లైన్ల మరమ్మతుల కారణంగా సరఫరాలో అంతరాయం ఉంటుందని గ్రీన్‌ల్యాండ్స్ ఏడీఈ కిషోర్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఎస్‌ఆర్‌నగర్ వేంకటేశ్వరస్వామి టెంపుల్ లేన్, బీ-టైపు క్వార్టర్స్, 3ఆర్‌టీ క్వార్టర్స్, ఎస్‌ఆర్‌నగర్ కమ్యూనిటీ హాల్ మెయిన్‌రోడ్డు, గౌతమీ ధామం స్కూల్ ఏరియా, ఓల్డ్ రిలయన్స్ ఫ్రెష్, జ్ఞాన సరస్వతీ స్కూల్. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు స్వప్న నర్సింగ్ హోమ్, నిషాంత్‌బాగ్, కీర్తిలాల్ జ్యువెలర్స్, బాబూఖాన్ మాల్, అమృతమాల్ ప్రాంతాల్లో విద్యుత్ కోత ఉంటుందన్నారు.

కాంట్రాక్టు అధ్యాపకుల బోనాల ర్యాలీ



లాలాపేట: తమను రెగ్యూలరైజ్ చేయాలని ఓయూ క్యాంపస్‌లోని కాంట్రాక్టు అధ్యాపకులు బుధవారం క్యాంపస్‌లోని ఎల్లమ్మ దేవాలయంలో బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించారు. అంతకు ముందు మహిళా అధ్యాపకులు బోనాలతో ఆర్ట్స్ కళాశాల వరకు ర్యాలీ నిర్వహించారు. కాంట్రాక్టు అధ్యాపకులు గత కొన్ని రోజుల నుంచి వివిధ రూపాల్లో నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ స్పందించి తమను రెగ్యూలరైజ్ చేయాలని ఎల్లమ్మ తల్లిని వేడుకున్నట్లు పేర్కొన్నారు.

క్యాంపస్‌లో మొబైల్ సేవలు విస్తృతం



సెల్ టవర్ సేవలను ప్రారంభిస్తున్న వీసీ రవీందర్

లాలాపేట: ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవాలంటే మొబైల్ సెల్యూలర్ సిగ్నల్ తప్పనిసరి కావడంతో ఓయూ క్యాంపస్ వ్యాప్తంగా అవసరమైన మేరకు సెల్ టవర్లను ఏర్పాటు చేసి మొబైల్ సేవలను విస్తృతం చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు వైస్ చాన్స్‌లర్ ప్రొ. రవీందర్ తెలిపారు. క్యాంపస్‌లో సెంటినరీ బాలికల హాస్టల్ విద్యార్థుల కోసం కొత్తగా ఏర్పాటు చేసిన సెల్యూలర్ మొబైల్ టవర్‌ను బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ సెల్ టవర్‌తో బాలికల హాస్టల్‌తో పాటు పక్కనే ఉన్న మిగతా హాస్టళ్లు, ఐసీఎస్ఎస్ఆర్-అంతర్జాతీయ అధ్యాయన కేంద్రం ఈ సేవలను వినియోగించుకునే వెసులుబాటు ఉంటుందన్నారు. రిజిస్ట్రార్ ప్రొ లక్ష్మీనారాయణ, నవీన్‌కుమార్, డీన్లు, డైరెక్టర్లు, ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

సౌకర్యాల కల్పనకు బీజేపీ నాయకుల వినతి



చిలకలగూడ : బీజేపీ సికింద్రాబాద్ అసెంబ్లీ కన్వీనర్ కందడి నాగేశ్వరరెడ్డి నేతృత్వంలో పలువురు బీజేపీ నాయకులు బుధవారం జీహెచ్ఎంసీ సికింద్రాబాద్ అసిస్టెంట్ జోనల్ కమిషనర్ రమేష్‌ను కలిసి బోనాల జాతరలో భక్తులకు ఇబ్బంది తలెత్తకుండా సౌకర్యాలు కల్పించాలని వినతిపత్రం అందజేశారు. వినతి ఇచ్చిన వారిలో కనకట్ల హరి, ప్రభుగుప్తా, శారదమల్లేష్, భాస్కర్‌గిరి, శివరెడ్డి, వేణు, పోచయ్యయాదవ్, వెంకటేష్, రాముశర్మ, శ్రీనివాస్‌చారి, ఉపేందర్ ఉన్నారు.

మహిళాభ్యున్నతికి కృషి



యువతులతో మాట్లాడుతున్న క్రిశాంక్

కంటోన్మెంట్: మహిళలు ఆర్థిక అభివృద్ధికి తన వంతు సహకారం అందజేస్తానని ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ మన్నె క్రిశాంక్ అన్నారు. నాలుగో వార్డు పికెట్ లక్ష్మీ నగర్‌లోని స్థానిక యువతులతో 'షీటాక్స్' కార్యక్రమంలో భాగంగా భేటీ అయ్యారు. ఆయన మాట్లాడు తూ.. యువతుల మనోభావాలు, ఆకాంక్షలు తెలుసుకోవడం లక్ష్యంగానే తాను ఈ కార్యక్రమం చేపట్టానన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం కోరుకుంటున్నారో తెలుసుకుని, అందుకు అనుగుణంగా కార్యక్రమాలు చేపట్టేలా చూస్తానన్నారు. మెజారిటీ యువతులు స్వయం ఉపాధి కోరుకోవడం సంతోషకరంగా ఉందని మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించే కార్యక్రమాలకు త్వరలోనే శ్రీకారం చుడుతామన్నారు. శ్రీలత, శైలజ, మంగ, తనుశ్రీ, శ్రీలక్ష్మి, శ్వేత, మౌనిక, సాయి ప్రియ పాల్గొన్నారు.

నియోజకవర్గ సమగ్రాభివృద్ధే లక్ష్యం

మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్



సనత్‌నగర్‌లో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మంత్రి తలసాని

సనత్‌నగర్: నియోజకవర్గ సమగ్రాభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నామని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ చెప్పారు. సనత్‌నగర్‌లో రూ.55.50 లక్షల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను బుధవారం ఆయన ప్రారంభించారు. అనంతరం సాయిబాబానగర్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో స్థానికులు పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. కాలనీలో సీసీ కెమెరాలను ఏర్పాటు, విద్యుత్ స్తంభాలను సరిచేయాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలో కోట్లాది రూపాయల వ్యయంతో అనేక అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలు ఎదుర్కొంటున్న అనేక దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు. కంజర్ల లక్ష్మీనారాయణయాదవ్ పార్కు నుంచి బలక్రంపేట్ రోడ్డు వరకు రోడ్డు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. ప్రధాన రోడ్లతో పాటు అంతర్గత రహదారుల అభివృద్ధి, మంచినీరు, డ్రైనేజీ పైప్‌లైన్ల నిర్మాణం వంటి అనేక అభివృద్ధి పనులు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొలను లక్ష్మీబాల్‌రెడ్డి, సాయిబాబానగర్ అధ్యక్షుడు అర్జున్ పటేల్, జోనల్ కమిషనర్ రవికిరణ్, డీఎంసీ మోహన్‌రెడ్డి, ఈఈ ఇందిర, వాటర్ వర్క్స్ జీఎం హరిశంకర్, స్ట్రీట్‌లైట్ ఈఈ ఇంద్రదీప్, హార్టికల్చర్ అధికారి జ్యోత్స్న, తహసీల్దార్ విష్ణుసాగర్, ఏఎంఓహెచ్ భార్గవ్‌నారాయణ్, బీఆర్ఎస్ నాయకులు కొలను బాల్‌రెడ్డి, ఖలీల్‌బేగ్, ప్రవీణ్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆలయ కమిటీలకు చెక్కుల అందజేత..

భవిష్యత్ తరాలకు మన సంస్కృతి సాంప్రదాయాలపై అవగాహన కలిగే విధంగా పండుగల ప్రాముఖ్యతను తెలియజేయాల్సిన అవసరం ఉందని మంత్రి అన్నారు. ఆదర్శనగర్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో గల తన కార్యాలయంలో బుధవారం సనత్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని 75 దేవాలయాలకు బోనాల ఉత్సవాల నిర్వహణ కోసం ప్రభుత్వం అందిస్తున్న రూ.1.20 కోట్ల చెక్కులను ఆయా ఆలయాల కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ బోనాల ఉత్సవాలను రాష్ట్ర పండుగగా ప్రకటించారన్నారు. ఈ నెల 16న హైదరాబాద్ బోనాలను నిర్వహించనున్న నేపథ్యంలో ఓల్డ్ సిటీ, కార్వాన్, గోషామహల్, కంటోన్మెంట్ తదితర నియోజకవర్గాల పరిధిలోని ఆలయాల నిర్వాహకులకు ఆర్థిక సహాయ చెక్కులను అందజేసినట్లు వివరించారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ రామకృష్ణ, అసిస్టెంట్ కమిషనర్ కృష్ణ, కార్పొరేటర్లు కొలను లక్ష్మీబాల్‌రెడ్డి, మహేశ్వరిశ్రీహరి, హేమలత, మాజీ కార్పొరేటర్లు శేషుకుమారి, ఆకుల రూప తదితరులు పాల్గొన్నారు.

పేదలకు భరోసా సీఎంఆర్ఎఫ్..

సీఎంఆర్ఎఫ్ పేదలకు అండగా నిలుస్తోందని మంత్రి అన్నారు. అమీర్‌పేట డివిజన్ బీజేఆర్‌నగర్‌కు చెందిన లక్ష్మీనారాయణకు మంజూరైన రూ.2.50 లక్షలకు సంబంధించిన ఎల్‌ఓసీ పత్రాలను బుధవారం వెస్ట్‌మారేడ్‌పల్లిలోని తన నివాసంలో బాధితుడి భార్యకు అందజేశారు.

బన్సీలాల్‌పేట్: బన్సీలాల్‌పేట్ ప్రాంతానికి చెందిన సురేందర్ కుమార్‌కు సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన రూ.2 లక్షల ఎల్‌ఓసీ పత్రాలను బుధవారం మంత్రి అందజేశారు. నాయకులు ప్రేమ్‌కుమార్, అర్జున్, సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

బోనాల వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు

డిప్యూటీ స్పీకర్ పద్మారావు



ఆలయ నిర్వాహకులకు బోనాల చెక్కులు అందిస్తున్న పద్మారావు గౌడ్

చిలకలగూడ సికింద్రాబాద్ నియోజకవర్గంలో జరిగే బోనాల జాతర వేడుకలకు అన్ని శాఖల సమన్వయంతో పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ ఆదేశించారు. సీతాఫల్‌మండి క్యాంపు కార్యాలయంలో పలు విభాగాల అధికారులు, సిబ్బందితో బుధవారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ నెల 16,17 తేదీల్లో చిలకలగూడ కట్టమైసమ్మ, నల్ల పోచమ్మ బోనాలతో పాటు నియోజకవర్గ పరిధిలోని ఐదు డివిజన్లలో సుమారు 150కి పైగా ఆలయాల్లో జాతర జరుగుతుందన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలన్నారు. చిలకలగూడ మున్సిపల్ మైదానంలో కొంతభాగం వాహన పార్కింగ్‌కు కేటాయించాలని, బారికేడ్లు ఏర్పాటు చేసి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాలని సూచించారు.

176 దేవాలయాలకు..

సికింద్రాబాద్‌లోని 176 దేవాలయాలకు రూ. 80 లక్షల బోనాల జాతర చెక్కులను బుధవారం క్యాంపు కార్యాలయంలో పద్మారావుగౌడ్ ఆయా ఆలయాల నిర్వాహకులకు అందించారు. రాజకీయాలతో సంబంధం లేకుండా శాంతియుత వాతావరణంలో ప్రతిఒక్కరు బోనాల జాతర విజయవంతం చేసేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతాశోభన్‌రెడ్డి, కార్పొరేటర్లు సామల హేమ, కంది శైలజ, సునీత, ప్రసన్నలక్ష్మీ, చిలకలగూడ ఏసీపీ శ్రీనివాస్, సీఐలు మట్టంరాజు, శంకర్, మధులత, భరత్ కుమార్, తిమ్మప్ప, ఈఈ ఆశాలత, జలమండలి డీజీఎం కృష్ణ, కట్టమైసమ్మ ఆలయ ఈఓ మహేందర్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు తీగుళ్ల కిషోర్‌కుమార్, రామేశ్వర్‌గౌడ్, కరాటే రాజు, కంది నారాయణ, లింగాని శ్రీనివాస్ పాల్గొన్నారు.

బోనాల చెక్కుల పంపిణీ

లాలాపేట: వచ్చే ఆదివారం తార్నాక డివిజన్ వ్యాప్తంగా జరుగనున్న బోనాల జాతర వేడుకలను పురస్కరించుకుని తార్నాకలోని దేవాలయాలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయ చెక్కులను బుధవారం డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్‌తో కలిసి డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతా శోభన్‌రెడ్డి పంపిణీ చేశారు. పండుగను ప్రజలందరూ ఆనందోత్సవాల నడుమ జరుపుకోవాలని అన్నారు.

బోర్డు నిధులు రాబట్టండి

సీఈఓకు అఖిల పక్ష నేతల వినతి



సీఈఓ మధుకర్ నాయక్‌కు వినతిపత్రం ఇస్తున్న అఖిల పక్ష నేతలు

కంటోన్మెంట్: కంటోన్మెంట్‌కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇవ్వాల్సిన బకాయిలను రప్పించేందుకు అధికారులు ప్రయత్నించాలని అఖిల పక్ష నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం వివిధ పార్టీల నేతలు డీబీ దేవేందర్, ఆకుల నాగేష్, పరుశరామ్, బొట్టు ప్రభాకర్, ముప్పిడి గోపాల్, గౌరీ శంకర్, నర్సింహ, రాజేందర్ సీఈఓ మధుకర్ నాయక్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన సర్వీసు ఛార్జీల బకాయిలు రూ.800 కోట్లు దాటాయని, వాటిని రప్పించేందుకు ఉన్నతాధికారులపై ఒత్తిడి తేవాలని కోరారు. అదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం తన ఖాతాలోకి మళ్లించుకుంటున్న టీపీటీ బకాయిలు నేరుగా బోర్డుకే చెల్లించేలా చూడాలన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో అన్ని పార్టీలు స్థానికులకే అవకాశం కల్పించాలన్నారు. అయితే.. మరికొందరు మాత్రం దీన్ని విభేదిస్తూ రాజ్యాంగం ప్రకారం ఎక్కడి నుంచైనా పోటీ చేసే అవకాశం ప్రతి పౌరుడికీ ఉందన్నారు.

రైతులకు రేవంత్ క్షమాపణ చెప్పాలి



రసూల్‌పురా: తెలంగాణలో రైతులకు 24 గంటల విద్యుత్ అవసరం లేదంటూ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర బెవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నాగేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కంటోన్మెంట్ నియోజకవర్గం డైమండ్ పాయింట్ వద్ద బుధవారం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసిన అనంతరం మాట్లాడారు. రేవంత్‌రెడ్డి వెంటనే రైతులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ నాయకత్వంలో అధికారంలోకి వచ్చిన తర్వాత కరెంటు మిగులు రాష్ట్రంగా నిలిచిందని అన్నారు. కేసీఆర్ 24 గంటల ఉచిత కరెంట్ విధానం వల్ల వ్యవసాయంలో రాష్ట్రం అగ్రగామిగా నిలిచిందన్నారు. రావుల సతీష్, జంగిలి రాజు పాల్గొన్నారు.

సామల హేమ ఆధ్వర్యంలో..

చిలకలగూడ: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, డిప్యూటీ స్పీకర్ పద్మారావు ఆదేశాల మేరకు స్థానిక కార్పొరేటర్ సామల హేమ ఆధ్వర్యంలో సీతాఫల్‌మండి చౌరస్తాలో బుధవారం ఎంపీ రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను బీఆర్ఎస్ శ్రేణులు దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి రైతులంటే చిన్నచూపని ఆరోపించారు. వ్యవసాయానికి నిరంతర ఉచిత విద్యుత్ అందించిన ఘనత బీఆర్ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు. అంతకుముందు డిప్యూటీ స్పీకర్ క్యాంపు కార్యాలయం నుంచి సీతాఫల్‌మండి చౌరస్తా వరకు నిరసన ర్యాలీ నిర్వహించి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కంది శైలజ, రాసూరి సునీత, లింగాని ప్రసన్నలక్ష్మీ, రామేశ్వరగౌడ్, కిషోర్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు, మహిళవింగ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

బేగంపేటలో..

సనత్‌నగర్: బేగంపేటలో పొన్నబోయిన సురేష్‌యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం నాయకులు శ్రీహరి, నరేష్, సత్యనారాయణ రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.

ఐటీఐలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

సనత్‌నగర్: ప్రభుత్వ ఐటీఐలో ప్రవేశాల కోసం రెండో విడత దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ బసిరెడ్డి వెంకట్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎలక్ట్రీషియన్, ఎలక్ట్రానిక్ మెకానిక్, డ్రాఫ్ట్‌మెన్ సివిల్, మెకానిక్ మోటార్ వెహికల్, రిఫ్రిజిరేటర్ అండ్ కండిషనింగ్, ఫిట్టర్, పెయింటర్, వెల్డర్, కోపా ట్రేడ్‌లలో మిగిలి ఉన్న సీట్ల భర్తీ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామన్నారు. పది ఉత్తీర్ణులై ఆయా ట్రేడ్‌లలో చేరే అభ్యర్థులు iti.telangana.gov.in వెబ్‌సైట్ ద్వారా ఈ నెల 31 లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు ట్రెనింగ్ ఆఫీసర్ రాములు 8919190943, అసిస్టెంట్ ట్రెనింగ్ ఆఫీసర్ శ్రీదేవి 9704529396 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలన్నారు.

ఆస్పత్రి ఏర్పాటు చేయకుంటే ఉద్యమిస్తాం

లాలాపేట: ఓయూ క్యాంపస్ మాణికేశ్వర్‌నగర్‌లో హాస్పిటల్ ఏర్పాటు చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని సికింద్రాబాద్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నోముల ప్రకాష్‌రావు అన్నారు. చేయి చేయి కలుపుదాం భవిష్యత్ తరానికి హాస్పిటల్ నిర్మిద్దామంటూ మాణికేశ్వర్‌నగర్ అఖిల పక్షం ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష 100 రోజులకు చేరాయి. బుధవారం చేపట్టిన దీక్షలకు నోముల ప్రకాష్‌రావు హాజరై దీక్షను ప్రారంభించడంతో పాటు సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఉద్యమాల గడ్డగా పేరు గాంచిన ఓయూ క్యాంపస్‌కు ఉద్యమ కాలంలో వెన్నుదన్నుగా నిలిచిన బస్తీ వాసులకు వైద్య సదుపాయం లేక దయనీయమైన పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వం స్పందించి ఆస్పత్రి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.వేముల శ్రీనివాస్, నర్సింహ్మ,లాజరస్, లింగయ్య, గండికోట విజయ్ కుమార్, ఆలకుంట హరి పాల్గొన్నారు.

విద్యార్థుల ఆందోళనకు ఆకునూరి మురళి మద్దతు

లాలాపేట: కెమిస్ట్రీ ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సును పునరుద్ధరించాలని విద్యార్థులు చేస్తున్న ఆందోళనకు బుధవారం మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి మద్దతు ప్రకటించారు. విద్యార్థులతో కలిసి ఓ యూ పాలనా భవనం ఎదుట ధర్నాలో కూర్చున్నారు. అనంతరం ఆర్ట్స్ కళాశాల వరకు ర్యాలీ నిర్వహించారు.

సమస్యలపై గళం వినిపించాలి

లాలాపేట: దేశంలోని విద్యార్థి, యువత ఎదుర్కొంటున్న సమస్యలపై పార్లమెంట్‌లో తన గళాన్ని వినిపించాని ఉస్మానియా యూనివర్సిటీ మాజీ జాయింట్ రిజిస్ట్రార్ ఎల్లేష్, సీపీఐ రాజ్యసభ సభ్యులు సంతోష్‌కుమార్‌ను కోరారు. సీపీఐ నుంచి రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన తర్వాత మొదటిసారిగా హైదరాబాద్‌లో జరుగుతున్న ఏఐవైఎఫ్ నేషనల్ వర్క్‌షాప్‌కు హాజరైన ఆయనను బుధవారం ఎల్లేష్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.


రైలులో గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్




వివరాలు వెల్లడిస్తున్న జీఆర్పీ ఇన్‌స్పెక్టర్ శ్రీను

అడ్డగుట్ట: రైలులో అక్రమంగా గంజాయి తరలిస్తున్న ఓ వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేసిన ఘటన సికింద్రాబాద్ జీఆర్పీ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బుధవారం జీఆర్పీ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఇన్‌స్పెక్టర్ శ్రీను వివరాలు వెల్లడించారు. ముంబాయికి చెందిన కుమార్ త్రింబక్ ఉబాలే (29) ఈ నెల 10న విశాఖపట్నం నుంచి ముంబాయికి అక్రమంగా 20 కిలోల గంజాయిని తరలిస్తున్నాడు. ఈ క్రమంలో రాత్రి 11.30 గంటల సమయంలో విశాఖపట్నం స్టేషన్‌లో రైలెక్కాడు. మరుసటి రోజు మధ్యాహ్నం 2 గంటలకు సికింద్రాబాద్‌కు చేరుకుంది. తనిఖీల్లో భాగంగా ఎస్-2 కోచ్‌లో ఓ బ్యాగ్‌లో 20 కిలోల గంజాయిని గుర్తించి కుమార్ త్రింబక్‌ను అదుపులోకి తీసుకున్నారు.

తల్లీకూతుళ్ల అదృశ్యం



యాకుబీ



రిజ్వానా

బౌద్ధనగర్: ఇంటి నుంచి బయటకు వెళ్లిన తల్లీకూతుళ్లు అదృశ్యమైన ఘటన వారాసిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. పార్శిగుట్టలోని సంజీవపురానికి చెందిన యాకుబీ(40), షేక్ రిజ్వానా (16) తల్లీకూతుళ్లు. గత నెల 27న ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఇద్దరు ఎంతకీ రాలేదు. ఫోన్ చేసినా స్విచ్ఛాఫ్ రావడంతో ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు బంధువులతో ఆరా తీసినా ఫలితం లేకపోవడంతో భర్త రహీమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

కంటోన్మెంట్‌లో ఎస్‌ఎన్‌డీపీ పనులు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మర్రి రాజశేఖర్ రెడ్డి

కంటోన్మెంట్: ప్రభుత్వం చేపట్టిన స్ట్రాటజిక్ నాలా డెవలప్‌మెంట్ ప్రాజెక్టు (ఎస్ఎన్‌డీపీ)లో కంటోన్మెంట్ ప్రాంతాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవడం పట్ల బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మర్రి రాజశేఖర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు బోర్డు మాజీ సభ్యులు, బీఆర్ఎస్ నేతలతో కలిసి బోయిన్‌పల్లిలోని తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. కంటోన్మెంట్ కోసం తాము ఏదీ కాదనకుండా ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ముంపు ప్రాంతాలను కాపాడే బాక్స్ డ్రెయిన్ సిస్టమ్‌ను సైతం కంటోన్మెంట్‌లో అమలు చేయనున్నట్లు తెలిపారు. బోయిన్‌పల్లి పరిధిలోని సుమారు 25 కాలనీలకు ముంపు సమస్యను తొలగించేందుకు రూ.30 కోట్లతో పనులు చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. త్వరలోనే తిరుమలగిరి లేక్ చుట్టూ రింగ్ సీవర్, చిన్న కమేళాలో ఎస్‌టీపీ ప్లాంటు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించనున్నట్లు పేర్కొన్నారు.

◆ **కేంద్రం నుంచి అడ్డంకులు**

కంటోన్మెంట్‌లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏ పని చేపట్టినా కేంద్రం నుంచి అడ్డంకులు ఎదురవుతూ ఉండటం దురదృష్టకరం అన్నారు. మూడేళ్లుగా ఎన్నికలు నిర్వహించకుండా నిరంకుశ పాలన సాగిస్తున్నారని కంటోన్మెంట్‌కు కేంద్రం ఇవ్వాల్సిన రూ.850 కోట్ల బకాయిలను చెల్లించి ఇక్కడి అభివృద్ధికి సహకరించాలన్నారు. స్థానిక ఎంపీ రైతులకు మూడు గంటల కంటే ఎక్కువ ఉచిత విద్యుత్ అవసరం లేదని చెప్పడం దారుణమన్నారు. ఈ సమావేశంలో బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జక్కుల మహేశ్వర్ రెడ్డి మాజీ సభ్యులు పాండుయాదవ్, నళిని కిరణ్, సీనియర్ నేతలు ముప్పిడి మధుకర్, పెద్దాల నర్సింహ, రాజు సింగ్, ప్రవీణ్ యాదవ్, అజయ్ యాదవ్, సురేశ్ పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల బారి నుంచి పిల్లలను రక్షించుకోవాలి



కమిటీ కార్యవర్గ సభ్యులు

అడ్డగుట్ట: మద్యం, మాదకద్రవ్యాల బారి నుంచి పిల్లలను రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని తల్లుల సంఘం రాష్ట్ర కన్వీనర్ భాగ్యలక్ష్మి అన్నారు. బుధవారం అడ్డగుట్టలోని బాబు జగ్జీవన్ రామ్ కమ్యూనిటీహాల్లో నిర్వహించిన మద్యం, మాదకద్రవ్యాల నియంత్రణ కమిటీ సమావేశంలో పలువురు మాట్లాడారు. ఓ వైపు బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహాల నుంచి బాలలను రక్షించడం కోసం ప్రయత్నం చేస్తుంటే మరో వైపు మద్యం, గంజాయి, పొగాకు సంబంధిత బీడీలు, సిగరెట్లు, గుట్కాల వంటి మత్తు పదార్థాలకు నేటి బాలలు, యువత బానిసలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాక ఈ వ్యసనాల ద్వారా ఆరోగ్య సమస్యలతో పాటు మానసిక ప్రవర్తనలో మార్పు వచ్చి హింసలకు పాల్పడుతూ తల్లిదండ్రులను వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాదకద్రవ్యాలను విక్రయిస్తున్న బస్తీలను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం మద్యం, మాదకద్రవ్యాల నియంత్రణ మండల కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా బక్కూరి నర్సింగ్‌రావు, కో-కన్వీనర్లు బాలమణి, రామలీల, అడ్వైజర్ అజయ్ బాబు, సభ్యులుగా సాయిబాబా, స్వప్న, శ్యామల, సుమలత, దుర్గ, జాను, ప్రకాష్, లింగయ్య, జీవితను ఎన్నుకున్నారు.

'మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది'



మాట్లాడుతున్న సునీతా లక్ష్మారెడ్డి

రసూల్‌పురా: రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం కట్టుబడి ఉందని అందులో భాగంగా మహిళల కోసం అనేక పథకాలు అమలు చేస్తోందని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. కంటోన్మెంట్ క్లాసిక్ గార్డెన్‌లో బుధవారం మహిళ వికాస్ సంఘ్ ఏర్పాటు సమావేశం సందర్భంగా ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళల సాధికారత కోసం రాజ్యాంగంలో పొందుపరచారని మహిళలు స్వతంత్రంగా నిర్ణయం తీసుకునే స్థాయికి ఎదగాలన్నారు. మహిళల సాంఘిక న్యాయం, ఆర్థికాభివృద్ధి సాధికారికత కోసం మహిళ వికాస్ సంఘ్ ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో మర్రి రాజశేఖర్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ హారికా ఆనంద్, షీటీం ధనలక్ష్మీ, స్ప్రెడ్డింగ్ హ్యాపీనెస్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు షిప్ర గాంధీ, ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారులు హరిప్రియ, లక్ష్మి, బేగంపేట సీఐ శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

బోనాలకు రావాలని ఆహ్వానం



చిలకలగూడ : ఈనెల 16,17 తేదీల్లో అంగరంగ వైభవంగా నిర్వహించే చిలకలగూడ కట్టమైసమ్మ నల్లపోచమ్మ బోనాల జాతరకు కుటుంబసమేతంగా హాజరు కావాలని డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్‌ను ఆహ్వానించారు. క్యాంపు కార్యాలయంలో బుధవారం సీతాఫల్‌మండి కార్పొరేటర్ సామల హేమ, ఈఓ మహేందర్‌గౌడ్, ఆలయ కమిటీ ప్రతినిధులు డిప్యూటీ స్పీకర్‌కు ఆహ్వాన పత్రికను అందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు కరాటేరాజు, జలంధర్‌రెడ్డి, అనిల్‌కుమార్, రమేష్, సాయియాదవ్, నాగేందర్, మహేందర్, మురళీ పాల్గొన్నారు.

బాసర ఐఐటీలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థినికి సీటు



అమీర్‌పేట: అమీర్‌పేట ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని ఎ.గాయత్రికి బాసర ఐఐటీలో సీటు లభించింది.ఇటీవల విడుదలైన పది ఫలితాల్లో 10 కి 10 సాధించిన గాయత్రి బాసర ఐఐటీలో దరఖాస్తు చేసుకోగా సీటు లభించింది.ఈ సందర్భంగా హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి రోహిణి బుధవారం తన కార్యాలయంలో సదరు విద్యార్థిని అభినందించారు.

'మోదీ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు'

అమీర్‌పేట: ఏఐసీసీ నేత రాహుల్ గాంధీపై కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వ కక్ష సాధింపులకు పాల్పడుతుందని కాంగ్రెస్ సనత్‌నగర్ నియోజకవర్గ నాయకులు డాక్టర్ రవీందర్‌గౌడ్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ బుధవారం గాంధీ భవన్‌లో మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నిర్వహించిన సత్యాగ్రహ మౌన దీక్షకు సనత్‌నగర్ నుంచి భారీగా తరలివెళ్లారు.ఆయన మాట్లాడుతూ.. రాజకీయ కక్ష సాధింపులకు పాల్పడుతున్న బీజేపీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు.

వైభవం.. బోనాల సంబురం



అమ్మవారికి బోనం సమర్పించేందుకు వస్తున్న మహిళలు

రసూల్‌పురా: ఆషాఢమాస బోనాల జాతరలో భాగంగా కంటోన్మెంట్‌లో ప్రసిద్ధి చెందిన తిరుమలగిరి లాల్‌బజార్ మహంకాళి అమ్మవారి బోనాల జాతర బుధవారం వైభవంగా జరిగింది. సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల జాతర అనంతరం కంటోన్మెంట్‌లో బోనాల జాతర తిరుమలగిరి లాల్‌బజార్ మహంకాళి అమ్మవారి జాతరతో ప్రారంభమవుతుంది. బీఆర్ఎస్ మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర ఖనిజాభివద్ధి సంస్థ చైర్మన్ మన్నె క్రిశాంక్, బెవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నాగేష్, మార్కెట్ చైర్మన్ హారికా ఆనంద్ లాస్య నందిత, నివేదిత, బోర్డు మాజీ సభ్యులు పి. భాగ్యశ్రీ శ్యామ్‌కుమార్, పాండుయాదవ్, నళిని కిరణ్, అమ్మవారిని దర్శించుకున్నారు.

కాంటా బస్తీలో..

కంటోన్మెంట్: కంటోన్మెంట్ నాలుగో వార్డు పికెట్, ఆరోవార్డు కాంటాబస్తీలో బోనాల వేడుకలు ఘనంగా జరిగాయి. కాంటా బస్తీ నల్లపోచమ్మ ఆలయం వద్ద నిర్వహించిన వేడుకలు భక్తులు పోటెత్తారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు భానుక మల్లికార్జున్, ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ మన్నె క్రిశాంక్ ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. పికెట్‌లోని అమ్మవారి ఆలయంలో నిర్వహించిన రేణుకా ఎల్లమ్మ కల్యాణోత్సవానికి కాంగ్రెస్ నేత పిడమర్తి రవి హాజరయ్యారు. సంజీవ, మహేశ్, నర్సింగ్, సాయి, తాటికాయల యేసురత్నం పాల్గొన్నారు.



అమ్మవారిని దర్శించుకున్న రాజశేఖర్ రెడ్డి, శ్రీగణేష్, లాస్యనందిత